రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# మేము అక్రమంగా నిర్మిస్తే... ఆపే దమ్ము మీకుందా

-మున్సిపల్ అధికారులకు అక్రమార్కులు సవాల్ -గుండ్లపోచంపల్లిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

-అక్రమార్కులకే కౌన్సిలర్ల అండ -జేబులు నింపుకుంటున్న కౌన్సిలర్లు

-ప్రభుత్వ ఆదాయానికి గండి



గుండ్లపోచంపల్లిలో యథేచ్ఛగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం



గుండ్లపోచంపల్లిలో అనుమతులకు విరుద్ధంగా వెలుస్తున్న కట్టడం

**మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండల పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో యదేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరు పోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ ఆధాయానికి గండికొడుతూ మున్సిపాలిటీలో కౌన్సిలర్లదే రాజ్యంగా, అక్రమార్కుల అడుగులకు మడుగులోత్తుతూ ప్రభుత్వ ఆధాయాన్ని పక్కకు పెట్టి తమ స్వంత జేబులు నింపుకోవడానికే పట్టం కడుతున్నారు. నగరానికి ఆనుకుని ఉండి దినదినాభివృద్ధి చెందుతున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో మల్లారెడ్డి యూనివర్సిటితో పాటు అపెరల్ పార్కు, ఇతర ఇంజనీరింగ్ కళాశాలలు, వివిద పరిశ్రమలు ఉండటంతో ఇక్కడ భూములు అత్యంత ఖరీదు ఉండటమే కాకుండ, ఇక్కడ నిర్మించిన బహుళ అంతస్తుల్లో హస్టళ్లకు, కుటుంబాలు నివాసముండేందుకు గాను అద్దెకు అత్యంత ప్రాధాన్యత నెలకొంది. దీంతో ఇక్కడ కొద్దిపాటి స్థలం ఉంటే చాలు అందుకు తగ్గట్టుగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి తద్వార డబ్బులు ఆర్జిస్తున్నారు. అదిక మొత్తంలో అద్దె కిరాయి వసూలు చేసే ఇంటి యజమానులు మాత్రం మున్సిపాలిటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణ సమయంలో మున్సిపాలిటి అదికారులెవరైన వస్తే స్థానిక కౌన్సిలర్‌తో మాట్లాడించి అధికారులకు ఎంతో కొంత ముట్టజెప్పి తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన కౌన్సిలర్లు మున్సిపల్ పరిధిలో రెండస్తుల పైగా నిర్మించే వాటికి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మున్సిపల్ ఖజానాకు గండి కొడుతున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. కేవలం రెండస్తుల పైన పెంటౌజ్ వేస్తేనే సుమారు రూ. 2 లక్షలు వసూలు చేస్తున్నారంటే ఇక మరిన్ని అంతస్తులు పెంచి నిర్మించిన ఇండ్లకు ఎంత గుంజుతున్నారో ఊహించనక్కరలేదు. ఇక గ్రామంలో ప్రజాప్రతినిదులు లేదా ఆయా పార్టీలో కీలక నాయకులై ఉంటే చాలు వారిని అడిగే దిక్కే లేదనె విమర్షలు ఉన్నాయి. తాజా మాజీగా ఉన్న ఓ సర్పంచ్ తన హయంలో అనుమతుల కోసం నానా ఇబ్బంది పెట్టినా, ప్రస్తుతం తను యదేచ్ఛగా నాలుగంతస్తుల భవనం నిర్మించినా అతనిని ఆపడానికి కూడ అధికారులకు దమ్ము లేదంటే ఇక నాయకుల ప్రతాపమేంతో తెలుస్తుంది. తాజాగ కౌన్సిలర్ ఒకరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టి ఏకంగా ఏమన్నా చేసుకోండని అధికారులకే సవాల్ విసురుతున్నట్లు ఆరోపనలు వెలువడుతున్నాయి. మున్సిపాలిటి పరిధిలో ఇలాంటి నిర్మాణాలు జరుగుతుండగా ఎవరికి వారే తమ ఇష్టం నచ్చిన రీతిగ డబ్బులు వసూలు చేసుకుంటుండడంతో ఇక అనుమతులు, పన్నుల రూపంలో రావాల్సిన నిధులు సక్రమంగా రాక అక్రమమార్గంలో వ్యక్తిగతంగా వసూలు అవుతున్నాయనె అపవాదు నెలకొంది. దీంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడే అవకాశం ఉందని సామాన్య ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులతో పాటు సంబందిత ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పట్నం

**దౌల్తాబాద్,నవంబర్ 16,ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండలంలోని చెల్లాపూర్,దౌల్తాబాద్ మండల కేంద్రంలో రైతులకు వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారంరోజు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్‌విజయ్‌కుమార్,జడ్పీటీసీ కోట్లమహిపాల్,పీఏసీఎస్ చైర్మన్ శేరి వెంకట్‌రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్లు,ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు,ఎంపీటీసీలు,మండల నాయకులు,రైతులు తదితరులు పాల్గోన్నారు.

## జీవాలకు పాక్స్ టీకాలు తప్పకుండా వేయించాలి



మక్తగూడలో జీవాలకు పాక్స్ టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

**షాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త :**
రైతులు జీవాలకు పాక్స్ వ్యాధి (అమ్మతల్లి) నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని రేగడిదోస్వాడ, షాబాద్ పశువైద్యాధికారులు డాకర్ట్ చంద్రశేఖ ర్‌రెడ్డి, డాక్టర్ స్రవంతి తెలిపారు. బుధవారం మండలంలో మక్తగూడ, మద్దూర్, షాబాద్, కక్కులూర్ గ్రామాల్లో జీవాలకు టీకాలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... జీవాలు కలిగిన రైతులు నిర్లక్ష్యం చేయకుండా జీవాల కు పాక్స్ వ్యాధి(అమ్మతల్లి) నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు.కార ్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

-మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-నూతన మార్కెట్ యార్డుకు స్థలాన్ని గుర్తించాలని అధికారులకు ఆదేశం

-కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్, ఎమ్మెల్యే, ఎంపి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రతి రైతు నీతివంతుడు,కష్టజీవి అని రాష్ట్ర వ్యవసాయ ,సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. బుధవారం వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో రెండు కోట్ల రెండు లక్షల వ్యయంతో చేపట్టే వివిధ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజీత్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మద్దు దీపా భక్తవత్సలం,జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి 20వాణిజ్య దుకాణాల సముదాయానికి,మరుగుదొడ్ల నిర్మాణానికి ,నూతన కవర్ షెడ్ ఏర్పాటు,సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ...రైతుల శ్రేయస్సు కోసం,రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు.గతంలో రైతులు సేద్యం చేసుకోవడానికి అప్పులు చేసేవారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాక ప్రభుత్వం రైతుబంధు పథకం కింద పెట్టుబడికి ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన అన్నారు.వికారాబాద్ జిల్లాలో 9లక్షల వ్యవసాయ భూమి కలిగిన రైతులందరికి 9విడతలుగా 2210 కోట్ల రూపాయలను రైతుబంధు కింద అందజేయడం జరిగిందని ఆయన అన్నారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల పక్షపాతిగా,రైతుల ఆదాయం పెంపొందించేందుకు ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని మంత్రి అన్నారు.

**జిల్లాకు ఉద్యానవన కళాశాల :**
ఉధ్యానవన సాంకేతిక విద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు.వికారాబాద్ ప్రాంతం వైవిధ్యమైన పంటలు పండించే అవకాశమున్న ప్రాంతమని,కళాశాల ఏర్పాటు చేసినట్లయితే చదువుతున్న యువత కళాశాల విద్యనభ్యసించి నూతన సాంకేతికతతో ఉధ్యానవన పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణానికి స్థలాన్ని గుర్తించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు.ప్రస్తుతం కొనసాగుతున్న మార్కెట్ యార్డు స్థలం తక్కువగా ఉన్నందున రైతులకు ఇబ్బందికరంగా ఉందని ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా దీనిపై మంత్రి స్పందిస్తూ నూతన మార్కెట్ యార్డు నిమిత్తం 20 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ స్థలాన్ని గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆయన తెలిపారు.రైతులు పండించిన పంటను నిల్వ చేసేందుకు వీలుగా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాలు నిమిత్తం ఆ ప్రతిపాదన సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతులను ఆదుకుంటుందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం ద్వారా 46 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 80శాతం పనులను పూర్తి చేయడం జరిగిందని,ప్రాంతీయ నాయకులు ఆందోళనలు చేపట్టి కోర్టులో 198 కేసులు వేయడం జరిగిందని అయినప్పటికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత పథకం ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు.జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల ప్రకారం అధికారుల సలహాలు,సూచనలు మేరకు పంటలు వేసుకోవాలని సూచించారు.తక్కువ కష్టంతో ఎక్కువ దిగుబడి వచ్చేలా సేంద్రియ పంటలు పండించేందుకు రైతులు ముందుకు రావాలని ఆయన అన్నారు.డ్రిప్ విధానం ద్వారా కూరగాయలు,ఉధ్యానవన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. రైతుల సౌకర్యార్థం జిల్లా పరిషత్ నిధులనుండి మార్కెట్ యార్డులలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆమె తెలిపారు.అనంతరం ఎండి గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ....రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని అన్నారు.రైతుబీమా, రైతు బంధు పథకాలతో పాటు ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.సాగునీరు అందించడంతో పాటు జిల్లాలో 2500 రైతు వేధికలు నిర్మించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.గతంలో వ్యవసాయ దండుగ అన్నవారు నేడు వ్యవసాయం పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపించింది అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుభీమా,రైతబంధు రైతు వేదికలు ఏర్పాటు చేసి రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.అనంతరం వికారాబాద్‌ను జిల్లాగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని కొనియాడారు.జిల్లాకు 235 కోట్ల వ్యయంతో అనంతగిరిలో మెడికల్ కళాశాల మంజురు చేసినందుకు ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మార్కెట్ యార్డ్ ఆవరణలో మంజూరు అయిన నిధులతో అభివృద్ధి పనులను త్వరితగతిన చేపడతామని ఆయన అన్నారు.సమావేశం అనంతరం రైతులకు ఆసరా పింఛన్ల మంజూరు పత్రాలను మంత్రి చేతులు మీదుగా అందజేశారు.అంతకుముందు మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్,ఎంపిపి చంద్రకళ,రైతుబంధు అధ్యక్షుడు రామ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు పద్మ హర్ష,జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

- రాష్ట్రష విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

- మహేశ్వరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**మహేశ్వరం, నవంబర్ 15, (ప్రభాతవార్త) :**
అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత కల్పించి కోట్లాది నిధులు వెచ్చిస్తూ పల్లెలు పట్టణాల్లో మౌళిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం జడ్పీ ఛైర్‌పర్సన్ టి.అనితారెడ్డితో కలిసి మహేశ్వరం మండలంలో ఏడు కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ... మంచినీరు, రోడ్లు, అండర్‌డ్రైనేజీలు, ఓపెన్ జిమ్‌లకు పనులు పూర్తి చేస్తున్నట్లు వివరించారు. మహేశ్వరం గేటు నుంచి తిమ్మాపూర్ బెంగుళూరు హైవే వరకు బీటీ రోడ్డుకు 48.5లక్షలు, మహేశ్వరంలో ఓపెన్ జిమ్‌కు రూ.20లక్షలు, బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి 43 లక్షలు, బాలుర ఉన్నత పాఠశాలకు 49లక్షలు, సీసీ రోడ్డుకు 15లక్షలు, ఉప్పుగడ్డ తాండ గ్రామంలో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు 48లక్షలు కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన మంత్రి కూరగాయలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ ఆర్.సునిత, మహేశ్వరం సర్పంచి కె.ప్రియాంకరాజేష్, ఎంపీటీసీ పి.సుదర్శన్‌యాదవ్, ఐఏసీఎస్ ఛైర్మన్ పాండుయాదవ్, వైస్ ఛైర్మన్ డి.వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ మహ్మద్ అలీ, ఎంపీడీఓ డి.నర్సింలు, టీఆర్ఎస్ నాయకులు పి.అంజయ్యయాదవ్. సుదీర్‌గౌడ్, రాజునాయక్, కె.చంద్రయ్య, హెచ్.చంద్రయ్య, నవీన్, సీతారామ్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, తదితరులు



కూరగాయలు కొనుగోలు చేస్తున్న మంత్రి, జడ్పీఛైర్‌పర్సన్‌లు

## దొరల కోసమే ధరణి

-భూముల ధరలు పెరిగాయి..మనిషి స్థితిగతులు మారలే

-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



దీక్ష శిభిరంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:**
దొరల కోసమే ధరణి తెచ్చిన ఘనత కేసీఆర్ దొరకే దక్కుతుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధరణి పోర్టల్ సమస్యలపై దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, టీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరుతో రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. ధరణి పోర్టల్ అనేది రైతుల పాలిట ఒక దరిద్రం అని, దీనికరణంగా ఎంతో మంది రైతుల ప్రాణాలు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరు పేదలకు పంచిన భూములు లాక్కోవడానికి కేసీఆర్ స్వార్థంకోసం, తీసుకొచ్చిన సాప్ట్ వేర్ మాత్రమే అని అన్నారు. దానికి నిదర్శనం నవాబుపేట్ మండలం అర్కతల గ్రామ పరిధిలో 800 ఎకరాల భూమిని కేటీఆర్ అనుచరులకు అప్పనంగా కట్టబెట్టిందని ఆరోపించారు. ఈ విషయమై హైకోర్టును ఆశ్రయించి పేదల భూములను పేదలకు కట్టబెట్టేందుకు కృషి చేస్తామని అన్నారు. హైకోర్టులో న్యాయం జరుగని పక్షంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల భూములు పేదలకు పంచి ఇస్తామని హామీ ఇచ్చారు. ధరణి పోర్టల్, నూతన రెవెన్యూ చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచరులు ఎలాంటి సమస్యలు లేకుండా రియల్ వ్యాపారం చేసుకో వడానికే ఈ ధరణిని తీసుకొచ్చారని ఉద్ఘాటించారు. ధరణి పుణ్యమా అని ఒక వ్యక్తి దగ్గర నుండి మరో వ్యక్తి భూమి కొంటే, కొన్న వ్యక్తికి కాకుండా అమ్మిన వ్యక్తి పేరునే కొత్త పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. దీని కారణంగా ఎంతో మంది గొడవలు పడి పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరిగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారికందరికి న్యాయం చేసి త్వరలోనే ప్రతి ఒక్కరికి కొత్త పట్టా పుస్తకాలు ఇవ్వని పక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్‌రెడ్డి, వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, కౌన్సిలర్లు మురళి, వేణుగోపాల్, నాయకులు నర్సింలు, అనంత్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత అద్దంకి దయాకర్ నిమ్మరసం ఇచ్చి దీక్షను వరమింపజేశారు.



ప్రసాద్‌కుమార్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్

## మిర్చి సాగులో సస్యరక్షణ సూచనలు

**కొత్తూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని శేరిగూడ బద్రెపల్లే గ్రామంలో బుధారం వ్యవసాయ అధికారి గోపాల్ పర్యటించారు. అంబటి స్వామి అనే రైతు తన పొలంలో మిర్చి పంట వేశారు. మిర్చి పంటపై ముడత వచ్చిందని గమనించడం జరిగింది. దానికి నివారణగా పిప్రోనిల్ 2ఎంఎల్/1 లీటర్ నీటిని కలిపి స్ప్రే చేయాలని సూచించారు. అలాగే ఎండు తెగులు కూడా గమనించడం జరిగింది. దీని నివారణకు ఎండు తెగులు సోకిన మొక్కలను తీసేసి కాలి ప్రదేశంలో కాల్చివేయాలన్నారు. మొక్క మొదలు దగ్గర కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2 గ్రామలు, 1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కుమార్, వెంకటయ్య, దీపకి, ఏఈవో, రైతులు తదితరులు ఉన్నారు.



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

## జిల్లాలో 11కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ముమ్మరం

-జిల్లా వ్యాప్తంగా 18,180ఎకరాల్లో వరిసాగు

-సుమారు 40,400మెట్రిక్‌టన్నుల వరిధాన్యం ఉత్తత్తి

-30వేల మెట్రిక్‌టన్నుల వరిధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

-మేడ్చల్ జిల్లా ఫౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.రాజేందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 16, ప్రభాతవార్త**
జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు ముమ్మరంగా కొనసాగుతుంది. ఆ కేంద్రాలు రైతులతో, వరిధాన్యంతో కళకళలాడుతున్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 11 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను, మరి కొన్ని సబ్‌సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించటానికి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. రైతులను ఆదుకోవటానికి, సౌకర్యాలు కల్పించటానికి, మద్దతు ధర అందించటానికి జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఈ సందర్భంగ జిల్లా ఫౌరసరఫరాల మేనేజర్ జి.రాజేందర్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మదారం, ఎదులాబాద్, ప్రతాపసింగారం, లక్ష్మాపూర్, కేశవరం, ఉద్దెమర్రి, కీసర, మేడ్చల్, డబిల్‌పూర్,పూడురు, శామీర్‌పేట గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున విచ్చేసి వరిధాన్యంను కేంద్రాల్లో విక్రయించుకుంటున్నట్లు తెలిపారు. అయితే జిల్లా వ్యాప్తంగ 18,180ఎకరాల్లో వరిపంట సాగు జరిగినట్లు, 40వేల 400మెట్రిక్‌టన్నుల వరిధాన్యం ఉత్తత్తి జరుగుతుందని అంఛనా వేసినట్లు తెలిపారు.అయితే రైతుల నుంచి 30వేల మెట్రిక్‌టన్నుల వరిధాన్యం కొనుగోలుకు కేంద్రాల్లో ఏర్పాట్లు చేశామన్నారు. బుధవారం 16వ తేదీ వరకు జిల్లాలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 517మంది రైతులు వరిధాన్యంను 3431.640మెట్రిక్‌టన్నులు 7కోట్ల6లక్షల91వేల784 రూపాయల విలువ చేసే వరిధాన్యం అందినట్లు ఆయన తెలిపారు. వీరిలో వరిధాన్యంను విక్రయించుకున్న 167మంది రైతులకు 2కోట్ల82లక్షల 39వేల304రూపాయలు బ్యాంకు ఖాతాల ద్వారా రైతులకు రూపాయలు జమచేయటం జరిగిందన్నారు. మరో 350మంది రైతులకు 4కోట్ల24లక్షల52వేల 480రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. వరిధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించుకోవాలని మధ్య దళారీలను ఆశ్రయించవద్దని జిల్లా ఫౌరసరఫరాల మేనేజర్ జి.రాజేందర్ సూచించారు. రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ముందు తేమ17శాతంలోపు ఉండేలా చూడాలని ఆయన సూచించారు. వరిధాన్యంను విక్రయించుకున్న రైతులకు 72గంటలలో రైతుల బ్యాంకు ఖాతాలలో జమచేస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరిధాన్యంను విక్రయించుకోవాలని ఆయన సూచించారు.



మేడ్చల్ జిల్లాలో రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయించటానికి తెచ్చిన వరిధాన్యం దృశ్యం



మేడ్చల్ జిల్లా సివిల్‌సప్లయి మేనేజర్ జి.రాజేందర్ వరిధాన్యం కొనుగోలు వివరాలు తెలియజేస్తున్న దృశ్యం

## కీసర ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన రమాదేవి
### -కలిసి సన్మానించిన మండల సర్పంచులు



కీసర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టినందున మండలంలోని పలువురు సర్పంచులు కలిసి ఆమెను అభినందించిన దృశ్యం

**కీసర, నవంబరు 16, ప్రభాతవార్త**

కీసర మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రమాదేవి బాధ్యతలు చేపట్టారు. బుధవారం కీసర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ. రమాదేవి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టడంతో మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పలువురు సర్పంచులు విచ్చేసి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. దీనిలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పి.వెంకటయ్య (తిమ్మాయిపల్లి), ఉపాధ్యక్షులు ఆకిటి మహేందర్‌రెడ్డి (గోధుమకుంట), కౌకుట్ల గోపాల్‌రెడ్డి (కరీంగూడ), నాయకులు మాధురి (కీసర), మోర విమల (అంకిరెడ్డిపల్లి)లు ఎంపిడిఓ కార్యాలయంకు విచ్చేసి ఆమెను స్వాగతించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కీసర మండల ఎంపిఓ మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు. కీసరలో పనిచేసిన ఎంపిడిఓ మేడ్చల్ మండలానికి బదిలీ అయిన సంగతి తెలిసిందే.

## ఉప్పరిపల్లి శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలో అన్నదానం



ఉప్పరిపల్లిలోని శ్రీపెద్దమ్మ ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**

ఉప్పరిపల్లిలోని శ్రీపెద్దమ్మ ఆలయం వద్ద 123వ బుధవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం పనులు కొనసాగుతున్న సందర్భంగ ప్రతి బుధవారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఆలయ సమితి వారు నిర్వహిస్తున్నారు. 123వ బుధవారంను పురస్కరించుకుని ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన రామరాజు-లక్ష్మి దంపతులు, కుమారుడు కృష్ణ వర్ష-ప్రవంతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ అన్నదాతను శ్రీపెద్దమ్మ తల్లి సేవా సమితి సభ్యులు పలువురు పాల్గొని సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కృష్ణారెడ్డి



అలియాబాద్ గ్రామంలో ప్రారంభించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**

అలియాబాద్ గ్రామంలో ప్రారంభించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రం (సబ్‌సెంటర్)ను శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కంటం కృష్ణారెడ్డి సందర్శించి పరిశీలించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని హాస్టల్ వద్ద ఉన్న వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వసతిని ఆయన పరిశీలించారు. వరిధాన్యం బస్తాల తూకంను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవటానికి సౌకర్యాలు కల్పించటానికి అందుబాటులో వరిధాన్యం కేంద్రాన్ని శామీర్‌పేట సొసైటీ నుంచి ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. రైతులకు వరిధాన్యంను విక్రయించుకుంటున్న వారికి ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని కంటం కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు శామీర్‌పేట సొసైటీ డైరక్టర్ నరేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పాడిగేదెలకు సకాలంలో వైద్యం అందించాలి: ఎంపిపి



అవుషాపూర్‌లో పశువులశాలను పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, వెటర్నిటీ వైద్యురాలు పద్మిని

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:**

పశువులకు సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లోని పశుశాలలను బుధవారం ఆయన మండల పశువైద్యాధికారిణి పద్మిని, స్థానిక సర్పంచ్ ఏనుగు కావేరితో కలిసి పరిశీలించారు. పశువైద్యాధికారులు, సిబ్బంది వారంలో రెండుసార్లు పశుశాలలను సందర్శించి తగిన సూచనలు చేయాలని పేర్కొన్నారు. రైతులు చాలా మంది పాడిగేదెలపై ఆధారపడి పాలదిగుబడితో జీవనోపాధి పొందుతున్నారని పశువుల అరోగ్యం శ్రద్ధ వహించాలన్నారు. పశుపోషకులకు పశువైద్యపరంగా ఏలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని డాక్టర్‌కు సూచించారు. గ్రామకార్యదర్శి గౌతమి, వార్డు సభ్యులు కొలిచెలిమి మల్లేశ్, నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, రైతులు బాలక్రిష్ణ, రవి, వీరేశ్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## చెరువులో పడి మహిళ మృతి

**దౌల్తాబాద్,నవంబర్ 16,ప్రభాతవార్త:** ఇంట్లో గొడవపడి గత మూడురోజుల క్రితం వెళ్లిన మహిళ బుధవారం చెరువులో శవమై తేలిన ఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని గోకఫ స్లవాద్ గ్రామంలో చోటుచేసుకుంది.వివారాల్లోకి వెలితే దౌల్తాబాద్ ఎస్ఐ రమేష్‌కుమార్, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... గోకఫస్లవాద్ గ్రామానికి చెందిన భారతమ్మ కూతురు సొండె అనిత(24)కు గత నాలుగు సంవత్సరాల క్రితం కర్ణాటక ప్రాంతం అయిన గుర్మిట్కల్‌కు చెందిన బసప్పతో వివాహం జరిగింది.బసప్ప ఇల్లరికం రావడంతో వారు ఇక్కడె గోకఫస్లవాద్ గ్రామంలో ఉండేవారు.అయితే మృతు రాలుకు ఏడాదిన్నర కూతురు ఉంది.మృతురాలి తల్లి భారతమ్మ బొంబాయిలో గత కొన్ని సంవత్సరా లుగా అక్కడే జివిస్తుంది.అయితే మృతురాలు అనిత,భర్త బసప్ప తరచు గొడవ పడుతుండడంతో రెండు సంవత్సరాల క్రితమే భార్యభర్తలు ఇద్దరు విడిపోయారు. మృతురాలు గత మూడురోజుల క్రితం తన ఇంట్లో గొడవపడి ఇంట్లోనుంచి వెళ్లి పోయింది.గ్రామస్థులకు బుధవారంరోజు గోకఫస్లవాద్ గ్రామ సమీ పంలో ఉన్న చెరువులో శవమై కనిపించడంతో,గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. హుటహుటిన సంఘటన స్థలానికి చెరుకున్న పోలీసులు మృతదేహాన్ని చెరువులో నుంచి గ్రామస్థుల సహా యంతో బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి భారతమ్మ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని ఇది ఆత్మహత్య లేక హత్య అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నామన్నారు.



మర్కుక్‌లో నిరసన తెలుపుతున్న టిపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు



మిర్‌దొడ్డిలో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**మిరుదొడ్డి, నవంబర్ 16, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్రశాఖ పిలుపుమేరకు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భోజన విరామ సమయంలో కెజిబివి మిరుదొడ్డిలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసనప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కాంట్రాక్టుపద్ధతిలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సెలవు నిబంధనలు వర్తింప చేయాలన్నారు. ఈనెల 26న సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట, డిసెంబర్ 3న హైదారాబాద్‌లోని విద్యాశాఖ డైరెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు మల్లేశం, శివాజీ, జానకీ రాములు, అమరేంద్రచారి, అబ్రహం, బిక్షపతి, వెంకటరాజం, స్వర్ణలత, భగవతి, శ్యామల, ఊర్మిళ, శ్యామల, స్వప్న, రాజేశ్వరి, సునిత, విజయ, స్రవంతి, వెన్నెల, సునీతీ తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, నవంబర్ 16 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మండల అధ్యక్షుడు విద్యాధర్‌రెడ్డి మాట్లాడుతూ కెజిబివి టీచర్లు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మూడంచెల పోరాట కార్యక్రమాలను తీసుకుంటున్నామని, మొదటిదశలో భాగంగా కెజిబివి పాఠశాలల ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. కెజిబివి టీచర్లను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని,రెగ్యులర్ పేస్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివి పాఠశాలలో ఉపాధ్యాయులు రాత్రి సమయంలో విధుల నుండి తప్పించి వార్డెన్లను నియమించాలని, ప్రతి యేటా రెన్యువల్ చేసే పద్ధతిని తొలగించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు, దుప్పట్లు, బాక్స్‌లు మొదలగు వస్తువులను సరఫరా చేయాలని కోరారు. పాఠశాలలో నీటి వసతులను మెరుగుపర్చి విద్యార్థులకు వేడి నీళ్ల అందించే సోలార్ ప్లాంట్‌లను రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, సీనియర్ నాయకులు ఖదీర్, శ్రీనివాస్, ఫనిధర్, కెజిబివి ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కర్కపట్లలో భూ సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య

**మర్కుక్, నవంబర్ 16 (ప్రభాతవార్త):**

కర్కపట్లలోగల భూ సమస్యలు పరిష్కరించి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో నెలకొన్న అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరించాలని, పోడు వ్యవసాయంచేస్తున్న రైతులకు సర్టిఫికెట్స్ జారీ చేయాలని, అలాగే కాలువల్లో భూములు కోల్పోయినవారికి నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. కర్కపట్లలో 41, 63, 322, 323, 324, 325 సర్వే నెంబర్లలోని 350 ఎకరాల్లో సుమారు 80 మందికి పైగా రైతులు ఉన్నారని, వారసత్వంగా గత 50 ఏళ్ళకు పైబడి వ్యవసాయం చేసుకుంటున్నారని, వారికి ఇప్పటి వరకు సర్టిఫికెట్స్ ఇవ్వలేదని డిమాండ్ చేశారు. గ్రామంలో సమగ్రంగా సర్వే నిర్వహించి భూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, పట్టా పహాణీ రికార్డులు ఇతరుల పేరున వస్తున్నాయని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధంలేని వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను బెదిరిస్తూ వారి భూములను గుంజుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని, దీనిపట్ల అధికారులు స్పందించి రైతులకు తగు న్యాయం చేయాలని తెలిపారు. సర్వే నెం.93, 138లో ఫారెస్ట్ అసైన్‌మెంట్ భూముల్లో వ్యవసాయం చేసుకున్న వారికి సర్వే చేసి పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం వ్యవసాయం చేస్తున్న భూముల్లో కొండపోచమ్మ కాలువ నిర్మించడం జరిగిందని, రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదని వారికి వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఆయనతో పాటు మధు, సత్యనారాయణ, మహేందర్, శ్రీశైలం ఉన్నారు.



మాట్లాడుతున్న సందబోయిన ఎల్లయ్య

## తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

### బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు అరుణరెడ్డి

**వర్గల్, నవంబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని సిద్దిపేట జిల్లా బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు అరుణరెడ్డి, వర్గల్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్‌లు పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండల బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలిగా శ్రీరామ్ అనూషను నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రతి ఒక్క పథకాలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో టిఆర్‌ఎస్ పార్టీ అవలంభిస్తున్న విధానాలకు కాలం చెల్లనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అందకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు

**ములుగు, నవంబర్ 16 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బుధవారం మండలకేంద్రమైన ములుగు రైతువేదికలో ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ, సాగు చేస్తే రైతు లకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని ఉద్యానవన శాఖ అధికారి సౌమ్య వివరించారు. ఈ పంట సాగు చేయడం వల్ల ఖర్చు తక్కువగా ఉంటుం దని, మొదటి మూడు సంవత్సరాలు పంటను రక్షిస్తే 30 సంవత్సరాలు రైతులను ఈ పంట పోషిస్తుందని అన్నారు. మొదటి మూడు సంవత్స రాల కాలంలో అంతర పంటలైన మొక్కజొన్న, కంది, కూరగాయలు సాగు చేయవచ్చని, మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసుకొని ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు. ఇప్పటి వరకు ములుగు మండలంలో 77 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడం జరుగుతుందని, మిగతా రైతులు కూడా ఈ పంటపై శ్రద్ధ వహించి పంటలు సాగు చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రగతి, ఏఈఓ పృథ్వి, రైతులు పాల్గొన్నారు.

### వృద్ధి సంఖ్యను మరింత మెరుగుపరచడమే లక్ష్యం

నాగారం నవంబర్16,ప్రభాతవార్త : ప్రముఖ ఔషధ కంపెనీలలో ఒకటైన లింకన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ సంస్థ 2022 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.23.74కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. మొదటి త్రైమాసికంలో వచ్చినది రూ.15.4 కోట్లే దాంతో పోలిస్తే ఇది 57.85 శాతం ఎక్కువ రెండో త్రైమాసికంతో నిర్వహణ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ.146.30 కోట్లు,ఇది మొదటి త్రైమాసికంలోని రూ.130 కోట్ల కంటే 12.54 శాతం ఎక్కువ రెండో త్రైమాసికంలో ఈబిఐటిడిఎ రూ.34.59 కోట్లు ఇది మొదటి త్రైమాసికంలోని రూ.23.41 కోట్ల కంటే 47.76 శాతం ఎక్కువ.2023 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఒక్కో పేరుకు రూ.7.49 ఈపిఎస్ ప్రకటించగా,రెండో త్రైమాసికంలో 58.08శాతం వృద్ధితో ఒక్కో పేరుకు రూ.11.84 చొప్పున ప్రకటించారు. మేనేజింగ్ డైరెక్టర్ మహేంద్ర పటేల్ మాట్లాడుతూ...ఈ త్రైమాసికంలో కంపెనీ ఒక బలమైన కార్యాచరణ,ఆర్థిక పనితీరును అందించింది. ముందుకు సాగేకొద్దీ మా వృద్ధి సంఖ్యలను మరింత మెరుగుపరుచుకుంటామన్నారు.

## ముత్తయ్యకు ఎంపిపి, నాయకులు నివాళులు

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన మెడబొయిన ముత్తయ్యకు ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి నివాళులు అర్పించారు. గ్రామంలో బుధవారం ముత్తయ్య దశదినకర్మ నిర్వహించగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. నాయకులు గుండ్ల బాల్‌రాజ్, మెడబొయిన రాజు, పిట్టల రాజు, గణేశ్, వెంకటేశ్, సత్యనారాయణ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేటలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ'

**కొల్చారం, నవంబర్16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో బుధవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెదక్ రీజనల్ మేనేజర్ సుదర్శన్, డిపో మేనేజర్ రవిచందర్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సుదర్శన్ మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీ ఎన్నో రకాల రాయితీతో లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేస్తుందన్నారు. అదేవిధంగా తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు బస్సు టికెట్‌తో పాటు ప్రత్యేక దర్శనం టికెట్ ఇచ్చే సదుపాయం కల్పించబడిందని, ఈ అవకాశాన్ని వినయోగించుకోవాలన్నారు. సర్పంచి మాట్లాడుతూ రంగంపేట బస్‌స్టాండ్‌లో కంట్రోలర్ నియమించాలని కోరారు. అలాగే జోగిపేట నుండి మెదక్‌కు అరగంటకు ఒక బస్సును వేయాలని, అలాగే మెదక్ నుండి రాత్రి సంగారెడ్డి వైపు 9 గంటలకు ఒక బస్సు వేయాలని కోరారు. దీనికి ఆర్ఎం స్పందించి త్వరలో బస్సులను ఏర్పాటు చేయాలని డీఎంకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, ఉప సర్పంచి, పంచాయితీ కార్యవర్గం, ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

**నర్సాపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** ఈ నెల 19 నుండి 20 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే 7వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టు రాణించాలని గిరిజన సంక్షేమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య అన్నారు. నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలోని సాఫ్ట్‌బాల్ అకాడమీ మైదానంలో జరిగిన జిల్లా జట్టు ఎంపికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి క్రీడాకారులకు అభి నందనలు తెలిపారు. ఈఎంపిక ప్రక్రియలో జిల్లా నుండి సుమారు 60 మంది బాలురు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ మెదక్ జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సుజాత, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్‌కు మార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌శర్మ, కోశాధికారి గోవర్ధన్‌గౌడ్, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ శానవాజ్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**దుబ్బాక, నవంబర్ 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నగరం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంద రాజయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రఘునంధన్‌రావు బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

# తడి పొడి చెత్తను వేరుచేసి వాహనాలకు అందించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, నవంబరు 16,ప్రభాతవార్త :**

తడి పొడి చెత్తను వేరుచేసి ఇళ్ల వద్దకు వచ్చే మున్సిపల్ వాహనానికి అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రజలకు సూచించారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డు బుడిగ జంగాల కాలనీలో తడి పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన చేయొద్దని, ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ మిర్యాల రమేశ్, పెరుక భాగ్యరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, పర్యావరణ ఇంజినీర్ రవికుమార్, మున్సిపల్‌అధికారి శివకుమార్, ఆర్పీ పద్మ, జవాన్ సారయ్య, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజిత వెంకన్న

**రూ. 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం...**

పట్టణంలోని ఎనిమిదవ వార్డులోని రహదారిని 20 లక్షల రూపాయల యుఎస్ఐడి కింద సిసి రోడ్డు పనులకు చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న శంఖుస్థాపన చేశారు.

**అంగన్‌వాడిలో పౌష్టికాహారం అందజేత...**

పట్టణంలోని నాలుగో వార్డులోని బీడీ కార్మిక కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకులైన గర్భిణీలకు బుధవారం వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాసరెడ్డి పౌష్టికాహారాన్ని అందచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూప, ఆయాలు స్వరూప,అంగన్‌వాడి విద్యార్థులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆనంద్ నివాసంలో తేనేటి విందు స్వీకరించిన ఎమ్మెల్సీ కవిత



మహిళా ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత

**వికారాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో ఎమ్మెల్సీ కవిత తేనేటి విందును స్వీకరించారు. బుధవారం పరిగిలో జరుగుతున్న కోటిదీపారాధన కర్యాక్రమానికి వెళ్ళనున్న ఎమ్మెల్సీ కవితను..బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ ఆహ్వానించడంతో..వికారాబాద్‌లోని ఆయన నివాసంలో తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత కు ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. మహిళా ప్రజా ప్రతినిధులు సైతం ఎమ్మెల్సీ కవిత కు స్వాగతం పలికారు. అనంతరం పరిగి పట్టణంలోని కోటి దీపారాధన కార్యక్రమానికి బయల్దేరారు.

## పరిహారం అందేవరకు పోరాడతాం



హైతాబాద్ చౌరస్తాలో రిలే నిరహార దీక్ష చేస్తున్న చందన్‌వెళ్లి భూబాధితులు

**షాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త :**

పరిహారం అందేవరకు పోరాడుతామని చందన్‌వెళ్లి భూనిర్వాసితులు తెలిపారు. భూపరిహారం కోసం చందన్‌వెళ్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన బుధవారానికి 110రోజులకు చేరింది. ఈసందర్భంగా చందన్‌వెళ్లి భూనిర్వాహిసతులు మాట్లాడుతూ.... అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు వెంటనే అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మా తా తల కాలం నుండి భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబా లను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అర్హులైన రైతులను నట్టేట ముంచారన్నారు. తమకు పరిహారం అందేవరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులను నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితులు సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనే యులు, కార్యదర్శి ఆనంతం, భూనిర్వాసితులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



నూతన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో సర్పంచ్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 16,(ప్రభాతవార్త):**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని మండలంలోని పద్మారం గ్రామ సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు అన్నారు. బుదవారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న అన్ని వసతులను వారికి అందించాలని ఆమె పెర్కొన్నారు. నేడు ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించినవారేనని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రైవేటు మోజులో పడి డబ్బులు వృధాగా ఖర్చు చేసు కోవద్దని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్య కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా వెంకటేష్, ఉపాధ్యాక్షురాలిగా అలివేలులను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయు డు నర్సింహులు, గ్రామస్తులు మోహన్, కుమార్, నందు. సాయిరామ్, వెంకటేష్, అనిల్, లింగయ్య, నర్సింహులు, మహెష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీదవాఖానాల ఏర్పాటుకు అధికారుల స్థల పరిశీలన



కొండాపూర్‌లో పల్లెదవాఖానకు స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో బస్తీదవాఖానా ఏర్పాటు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు స్థలపరిశీలన చేశారు. మున్సిపల్ 1, 8 వార్డులకు సంబంధించి బస్తీదవాఖానాను ఏర్పాటు చేయాలని కొండాపూర్‌లో ఖాళీగా ఉన్న సాంస్కృతిక హావనాన్ని పరిశీలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డి, డీపీఓ మంజుల, మెడికల్ అధికారి యాదగిరి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు ఇక్కడి భవన ఆవరణను పరిశీలించి దవాఖానా నిర్వహణపై చర్చించారు. బస్తీలు, గ్రామాల్లో ప్రజలకు ఉచితంగా వైద్య చికిత్స, మందులు అందించేందుకు దవాఖానాలను ఏర్పాటు చేస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఏఇ నరేశ్‌కుమార్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాకేశ్ తదితరులు ఉన్నారు.

## దళితులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** దళితులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ సతీష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జీఓ.342ను సవరించి 101 యూనిట్ల నుంచి 300 వరకు పెంచి ప్రతి దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో 200, దిల్లీ, కేరళ రాష్ట్రాల్లో 300 యూనిట్ల వరకు దళితులకు ఉచిత కరెంట్ ఇస్తున్నారని తెలంగాణాలో కూడా వర్తింపజేయాలని నాయకులు పేర్కొన్నారు. జిఓ.342 ప్రకారం అమలు చేస్తున్న 101 యూనిట్ల లబ్దిదారుల వివరాలను ఏఈ కార్యాలయంలో నోటీసు బోర్డులో పెట్టాలని తెలిపారు. కులవివక్ష పోరాట సమితి జిల్లా ప్రధానకార్యదర్శి నాగనిగళ్ల బాలపేరు, మండల కార్యదర్శి మిరియాల సాయిచంద్, కె.చంద్రమోహన్, యాదగిరి తదితరులు ఏఈకి వినతి పత్రం అందజేశారు.



ఘట్‌కేసర్ ఏఈ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కేవీపీఎస్ నాయకులు

## రక్షిత కౌలుదారులకు పట్టాలివ్వాలి : అంజయ్య



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య

**యాచారం, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని సింగారం, కుర్మిద్ద, తాటిపర్తి, నంది వనపర్తి గ్రామాల రక్షిత కౌలుదారుల 1400 ఎకరాల భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య అన్నారు. బుధవారం రవీంద్రభారతిలో గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ నాలుగు తరాలుగా ఆయా గ్రామాలకు చెందిన రక్షిత కౌలుదారులు భూములను సాగు చేసుకుంటున్నారన్నారు. భూయజమానులు కౌలు రైతులకు భూమి దక్కకుండా దేవుని పేరు రాసి రైతులను నిలువునా మోసం చేశారన్నారు. అప్పటి నుండి నిరహార దీక్షలు, ధర్నాలు, పాదయాత్రలు చేసినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఈ విషయాల్లో సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి జగన్, నాయకులు శ్రీమన్నారాయణ, మండల భాషయ్య, రాములు, బుగ్గరాములు, జంగయ్య, రాములు, సురేష్, శేఖర్, సంజీవ, చెన్నారెడ్డి, యాదయ్య, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ హబీబుద్దీన్

**యాచారం, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని బుధవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని సర్పంచ్ ఎండి. హబీబుద్దీన్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ ప్రజలు జ్వరం వచ్చినా యాచారం ప్రభుత్వ ఆసుపత్రిక వెళ్లలేక ప్రైవేట్ ఆసుపత్రులను సంప్రదిస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. కొత్త మండల కేంద్రానికి చాలా దూరంలో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తపల్లిలో పల్లె దవాఖానా ఏర్పాటు చేస్తే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. గ్రామానికి సకాలంలో బస్సులు రాక అనేక ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద మనసుతో గ్రామానికి పల్లె దవాఖానా మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు ఆయన తెలిపారు.

## కాంపౌండ్ నిర్మాణానికి శంకుస్థాపన




శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి

**తలకొండపల్లి నవంబర్16,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో నూతన సింగిల్ విండో కార్యాలయం కాంపౌండ్ నిర్మాణానికి బుధవారం సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.సింగిల్ విండో కాంపౌండ్ నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూరు కావడంతో కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సింగిల్ విండో గోదాం దగ్గర 26గుంటల ఖాళి స్థలం భూమి ఉందని కాంపౌండ్ లేక అనేక ఇబ్బందులకు గురవుతుండడంతో కాంపౌండ్ నిర్మించేందుకు పూనుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, వైస్ చైర్మన్ కూన రవి,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఢిల్లీ కృష్ణయ్య,రాజేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

**కొందుర్గు, నవంబర్ 15, (ప్రభాతవార్త) :**

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాని స్థానిక జడ్పీటీసీ ఎదిరా రాగమ్మ బుధవారం ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ సహాయ సంచలకులు రాజారత్నం మాట్లాడుతూ... నాణ్యత గల వరి ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు కావలి ఆదిలక్ష్మీ, శ్రీధర్‌రెడ్డి, ఏఓలు కృష్ణవేణి, శ్రీశైలం, వాసవి, నాయకులు రామకృష్ణ, కావలి యాదయ్య, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం వనభోజనాలు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 16,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యసంఘం ఆద్వర్యంలో బుదవారం కార్తీక మాస వనబోజనాల కార్యక్రమాన్ని గూడురు శివాలయ ప్రాంగనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్యులు శివాలయంలో స్వామివారికి అభిశేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకారపు యాదగిరి, చెంద్రయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య, శివప్రకాశ్, రాజు, నరేష్, నందు, సింహాయ్య, వెంకటేష్, మహేష్, లింగం, నర్సింహులు. భారతమ్మ, సంధ్యారాణి, శ్రీదేవి, సౌమ్య, పద్మమ్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యసంఘం సభ్యులు

# విద్యుత్ ఏఈ లేనిది సమస్యలు పరిష్కరించేదెవరు...?

**- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆవేదన**

**కొందుర్గు, నవంబర్ 15, (ప్రభాతవార్త) :**

మండల స్థాయిలో విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ లేకుంటే సమస్యలను ఎవ్వరూ పరిష్కారిస్తారని మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కమిటీ హాల్‌లో బుధవారం ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రతి గ్రామంలో విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రత కంచెలు లేవని కొన్ని స్తంభాలను రోడ్డు మధ్యల ఉన్నాయని, ఏబీ స్విచ్‌లు లేక 24 గంటల పాటు వీధి లైట్లు వెలుగుతున్నాయని, దాంతో అనేక ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారని, సంబంధితాధికారి లేనందున ఎవ్వరికీ చెప్పాలో అర్థం కావడం లేదని వెంకిర్యాల, ముట్పూరు, ఆగిర్యాల, విశ్వనాథ్‌పూర్ గ్రామాల సర్పంచులు లింగంగౌడ్, నర్సింహ్మారెడ్డి, జంగం సంధ్య, శ్రీధర్‌రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఎంపీడీఓ ఆంజనేయులు స్పందించి గ్రామాల వారిగా విద్యుత్ సమస్యలను వ్రాసి ఇవ్వాలని కోరారు. మండలానికి ఏఈని నియమించాలని సబ్యులు కోరారు. అర్హులైన వారు కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవలో ధరఖాస్తు చేసుకోవాలని, అలాగే మార్పులకు చేర్పులకు అవకాశం ఉందని డీప్యూటీ తహసీల్దారన కృష్ణయ్య తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో పురుగులు వస్తున్నాయని వెంకిర్యాల సర్పంచి లింగంగౌడ్ ఆరోపించారు. వెంటనే అలా రాకుండా చూస్తామని ఎంఈఓ కిష్టారెడ్డి హామీ ఇచ్చారు. ఆరోగ్య ఉప కేంద్రం కోసం స్థలం ఇచ్చామని, వెంటనే భవన నిర్మాణం చేపట్టాలని తంగళ్లపల్లి సర్పంచి బాల్‌రాజ్ కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతామని డాక్టర్ అమృత జోసఫ్ తెలిపారు. ఈజీఎస్‌లో అప్పులు తెచ్చి పనులు చేశామని బిల్లులు చెల్లించాలని సర్పంచులు పవిత్రాదేవి, నర్సింహారెడ్డి, రాంచంద్రయ్య, శ్రీధర్‌రెడ్డిలు కోరా రు. కొందుర్గు దళిత వాడలోని నల్లాల ద్వార నీటి సరఫరా కావడం లేదని ఎంపీటీసీ ఇస్తారమ్మ ఆవేదన వ్యక్తం చేయగా ఏఈ జయశ్రీ స్పందించి పరిశీలి స్తామన్నారు.



సమావేశంలో సమస్యను వివరిస్తున్న ఎంపీటీసీ ఇస్తారమ్మ

**ద్వారకా ఐరన్ కంపెనీ వద్దని తీర్మాణం...**

కాలుష్యం వెదజల్లే ద్వారక ఐరన్ కంపెనీ కొందుర్గు శివారులో ఏర్పాటు చేయోద్దని కోరుతూ పలువురు సర్పంచులు ఎంపీపీ జంగయ్యకు వినతి పత్రం సమర్పించారు. అందుకు స్పందించిన ఆయన తీర్మాణం ప్రవేశపెట్టి అందరూ ఏకగ్రీవంగా అమోదించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు పంపిస్తానని ఎంపీడీఓ ఆంజనేయులు హామీ ఇచ్చారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని అంగడిరైచూర్,చిట్లపల్లి తదితర గ్రామాల్లో పీఏసీఎస్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతు రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణా రాష్ట్రంలో ఉచిత విద్యుత్,రైతుబంధు, రైతు భీమా,నాణ్యమైన విత్తనాలు,ఎరువులను అందించడం జరుగుతుందన్నారు. అంతేగాక ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మద్య దళారులను ఆశ్రయించి మోసపోరాదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే మద్దతు ధర కల్పిస్తు రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తు రైతులకు అండగా నిలుస్తున్నదని అన్నారు.రైతులు విక్రయించిన ధాన్యం డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోనే జమచేయడం జరుగుతుందన్నారు.ఇందుకుగాను ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శికుమార్‌గుప్త,టీఆర్ఎస్ మండల అద్యక్షులు దామోదర్‌రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోవిందు,వెంకట్‌రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అద్యక్షులు బస్వరాజ్,టీఆర్ఎస్ నాయకులు గోడల రాంరెడ్డి,బిచ్చిరెడ్డి,మాజీ జడ్పీటీసీ ఎం.క్రిష్ణ,బొగ్గుల బాల్‌రాజ్‌లతో పాటు ఆయా శాఖ అధికారులు తదితరులున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**నేడు కొడంగల్‌లో ఎమ్మెల్యే పర్యటనః**

కొడంగల్ మండలంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ నాయకులు తెలిపారు.గురువారం ఉదయం 8ః30గంటలకు మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు.9గంటలకు మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.96.50లక్షల వ్యయంతో నూతనగా నిర్మించనున్న మార్చురీ భవనం,ప్రహరిగోడకు శంకుస్థాపన చేయడంతో పాటు ఆసుపత్రిలో జనరేటర్ ప్రారంబోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

## వంతెన నిర్మించడంలో ప్రభుత్వం విఫలం

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్.**



వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొందుర్గు, నవంబర్ 15, (ప్రభాతవార్త) :**

కొందుర్గు - పాలమూరు డబుల్ రోడ్డుని తంగళ్లపల్లి వాగుపై వంతెన నిర్మించటములో ప్రభుత్వం విఫలమయ్యిందని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. బుధవారం తంగళ్లపల్లి వాగు వద్ద వంతెన నిర్మించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ వాగు వర్షకాలంలో ఉధృతంగా ప్రవహించటముతో పలు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రాలేకపోతున్నారని, ఈ విషయం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెల్సిన ఎందుకు పట్టించుకోరాని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, బోరిగ నరేందర్, రాజు, గోవర్ధన్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, రమేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**కీసర, నవంబరు 16, ప్రభాతవార్త**

కీసర మండల కేంద్రంలో నిరుపేదలు 4కుటుంబాల వారికి ఆర్థికంగ సహాయంను మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయంను అందజేశారు. బుధవారం కీసరలో బాధితులకు ఆర్థిక సహాయం ఒక్కోకుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయంను మల్లారెడ్డి సేవా ట్రస్ట్ నుంచి అందజేశారు. కీసర గ్రామానికి చెందిన ఎర్ర మంకమ్మ, తుడుం మైసయ్య, తుడుం బంగారం, రవి నాయక్ వాళ్ల కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. దీనిలో కీసర మండల టిఆర్ఎస్ అద్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, కీసర సర్పంచు నాయకపు మాధురివెంకటేశ, మాజీ ఎంపిపి రామారం సుజాత,వారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



కీసరలో బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన దృశ్యం

## కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన టిడిపి నాయకులు



**మొయినాబాద్, 16, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర టీడీపి అద్యక్షులుగా నియమితులైన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం టీడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా కొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టీడిపికి మంచి రోజులు వచ్చాయని అన్నారు, కాసాని జ్ఞానేశ్వర్ అద్యక్ష బాధ్యతలు తీసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు, జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టడంతో పార్టీలో కొత్త ఉత్సాహం వస్తుందన్నారు, ఆయన ఆధ్వర్యంలో పనిచేయడానికి నాయకులము, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గూడెం సుభాష్ యాదవ్, అధికార ప్రతినిధి ఆకుల పద్మారావు, పార్లమెంట్ స్థాయి బీసీ కార్యదర్శి భిక్షపతి యాదవ్, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ఎల్లని యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు బంది నరహరి, మాడి జగన్ మోహన్ రెడ్డి, రాందాస్ అంజనేయులు, భేగరి శ్రీనివాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు,

## నాగేశ్ కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన నాగేశ్ కుటుంబానికి సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్ ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన బొడ్డు నాగేశ్ బుధవారం అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ మృతదేహానికి పూల మాళ వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాగేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.10,000లను సర్పంచ్ అందజేశారు. ఉపసర్పంచ్ కందుల రాజు, వార్డుసభ్యులు ద య్యాల అంజనేయులు, ఎరుకల దుర్గారాజుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు నాగార్జున్ తదితరులు ఉన్నారు.



కొర్రెములలో మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్

# నటుడు కృష్ణకు నాయకులు నివాళులు

**-సూపర్‌స్టార్ మరణం చిత్రసీమకు లోటు**

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త**

సూపర్‌స్టార్-నటశేఖర కృష్ణ మరణం సినీరంగానికి, అభిమానులకు తీరని లోటని కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద బుధవారం ఏలూరు మాజీ ఎంపి-నటుడు స్వర్గీయ ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి (కృష్ణ) సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మహేశ్‌గౌడ్‌తో పాటు సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, నాయకులు కృష్ణ చిత్రపటానికి పూల మాళ వేసి శ్రద్దాంజలి ఘటించారు. 340కి పైగా చిత్రాల్లో నటించడంతో నిర్మాత, దర్శకులుగా, చలనచిత్ర పరిశ్రమల్లో ధృవతారగా గుర్తింపు పొందిన కృష్ణ లేని లోటు తీర్చలేనిదని కొనియాడారు. ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, కోఆప్షన్‌సభ్యులు నానావత్ సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, గుర్జకుంట నర్సింహ్మా, కృష్ణ అభిమాన సంఘం నాయకులు వేముల కేశవనాథంగౌడ్, నానావత్ జితేందర్‌నాయక్, వేముల కృష్ణగౌడ్, తాటికొండ మల్లేశ్‌గౌడ్, వద్యా దేవ్‌సింగ్‌నాయక్, వేముల వికాస్ తదితరులు పాల్గొన్నారు.



ఘణాపూర్‌లో నటుడు కృష్ణకు నివాళులు అర్పిస్తున్న మహేశ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి తదితరులు

**హెచ్చరిక నోటీసు**

నా క్లయింట్ శ్రీమతి కె.నాగమణి, R/o బొక్కోనిగూడెం గ్రామం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గౌరవనీయ మున్సిపల్ డిస్ట్రిక్ట్ ఫైల్ పై O.S.No.911/2022 ద్వారా సివిల్ దావా వేసినట్లు సామాన్య ప్రజలకు తెలియజేస్తున్నాము. న్యాయమూర్తి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పెనింటి మల్లారెడ్డి & 16 మంది ఇతర వ్యక్తులకు వ్యతిరేకంగా సై.నెం.31-05 gts అడ్మిషన్ ఉన్న మొత్తం భూమిలో 249 gts వ్యవసాయ భూములను విభజించి విడివిడిగా స్వాధీనం చేసుకున్నారు. 196 (Ac.15-01 gts), 198/1/2 (Ac.11-25 gts), 201 (Ac.1-23 gts), 202 (Ac.1-04 gts) మరియు 203 (Ac.1-32 gts) కలిగి ఉంటుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ గ్రామం మరియు మండలంలో వివిధ విస్తరణలు ఉన్నాయి. పై దావా ప్రస్తుతం మల్కాజిగిరి కోర్టులో గౌరవనీయమైన జిల్లా జడ్జి ముందు పెండింగ్‌లో ఉంది. అందువల్ల, పైన పేర్కొన్న ఆస్తి పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి ఎటువంటి ఒప్పందాలు/సేల్ డీడ్‌లతో వ్యవహరించకూడదని సాధారణ ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఇది సివిల్ దావాకు సంబంధించిన అంశం మరియు ఎవరైనా ఏదైనా ప్రవేశించినట్లయితే ఈ నోటీసు ఉన్నప్పటికీ పైన పేర్కొన్న భూములకు సంబంధించి ఒక రకమైన లావాదేవీ, వారు తమ స్వంత పూచీతో చేయవచ్చు మరియు అటువంటి లావాదేవీలు పై దావా ఫలితానికి లోబడి ఉంటాయి.

**CH. సిద్ధయ్య,** న్యాయవాది
# వెంకటేశ్వర ప్లాజా, సుమిత్రానగర్
బస్-స్టాప్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్
మొబైల్: **9391060443**

## చౌదర్‌పల్లి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ దృశ్యం

**యాచారం, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చౌదర్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. చాలా కాలం తరువాత చిన్ననాటి స్నేహితులు ఇలా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సంబరపడ్డారు. ఆనాటి జ్ఞాపకాలను మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, హనుమంతురెడ్డి, ఆంజనేయులు, సరస్వతి, చంద్రయ్య, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో మత్స్యకార్మిక దినోత్సవ పోస్టర్లు విడుదల



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మత్స్యకారి ్మక సంఘం నాయకులు

**యాచారం, నవంబర్ 16 ప్రభాతవార్త**

ఈ నెల 21న ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ముదిరాజ్ మహాసభ మండల కమిటీ అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్యక్షతన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తలారి మల్లేష్, దుస వెంకటేష్, కుమార్, కానెమోని గణేష్, యార అశోక్, పెద్దమోని నరేష్, సామ రాములు, సంగెం భిక్షపతి, తలారి సతీష్, గుండు సురేష్, నరేష్, నగేష్, ఎల్లేష్, గాలయ్య, మహేందర్, వంశీ, శంకరయ్య,శ్రీను, బాలకృష్ణ, శంకర్, గణేష్, బాలరాజు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 16,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో బుదవారం వరి కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండ చూసుకుంటుందని తెలిపారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మహిమూద్, పీఏసీఎస్ డైరెక్టర్ జబ్బార్, సర్పంచ్ గూడ వెంకటస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, రాములు, రాంచంద్రయ్య, నర్సింహులు, ఇస్మాయిల్, మొతిలాల్, శివకుమార్, రమేష్, స్వాతి, రమేష్, అశోక్, ఎంకన్న, జంగయ్య, బాబు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల శ్రేయస్సు కోసం కృషి చేయాలి



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న సౌమిత్‌రెడ్డి

**మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త ః**

బాలల శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక కార్యకర్త సౌమిత్‌రెడ్డి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మేడ్చల్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సౌమిత్‌రెడ్డి బహుమతులను అందజేశాడు. నేటి బాలలే రేపటి పౌరులని, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పీ ఆర్ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయుడు గోపాల్, ఆకృతి ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **Smt. RANGU JYOTHI W/o Sri. R. RAJU GOUD,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House No.3-84, (PTIN No. 1231300641) admeasuring 153-0 Square Yards or 127-90 Square Meters with a plinth area of 810-0 Square Feet RCC in Gramakantam, Situated at Thumkunta Village & Grampanchayat, Shamirpet Mandal, Ranga Reddy District and Bounded by: North: House of N.Yadaiah, South: House of R.Krishna, East: Road and West: House of T.Eshwaraiah, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5, Baghlingampally, Hyderabad-500044,
Email: Nagasri_valli@yahoo.co.in
Mobile: **9395375845**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Bangarigalla Ramesh S/o Bangarigalla Jangaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the house bearing No.5-26, admeasuring 186 Sq.yards or equivalent to 155.51 Sq.Mtrs, having its R.C.C. Roof, Groun Floor Plinth area 787 Sq.feets, in Gramakantam, Situated at Manchal Village, Manchal Revenue Mandal, under the Manchal Grampanchayath, Ranga Reddy District, Assessment No.689/2022-23 and Bounded as follows:- North: Road, South: House of Buggaiah and Current Office, East: House of Bangarigalla Sathaiah, West: Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**

## పోడు భూములపై అవగాహన కల్పించిన ఆర్డీఓ



**చౌడపూర్ నవంబర్16,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం పోడు భూముల రైతులతో నిర్వహించిన గ్రామసభలో ఆర్డిఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. పోడు భూములు హక్కులు,సర్వేలపై రైతులకు ఉన్న అనుమానాలు, సమస్యలపై అవగాహన కల్పించి,దరఖాస్తుదారులందరికి పట్టాలు వచ్చే విధంగా పని చేస్తామని ఆర్డిఓ విజయలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ కుమార్,డిటిడిఓ కోటాజీ,ఏడి రామిరెడ్డి,అటవీ శాఖ సిబ్బంది లక్ష్మణ్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,గ్రామస్థులు,రైతులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - డిపిఓ డాక్టర్ రవిందర్ యాదవ్



మాట్లాడుతున్న డా.రవిందర్ యాదవ్

**పెద్దేముల్, నవంబరు 16,ప్రభాతవార్త:**
కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని డిస్ట్రిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవిందర్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పెద్దేముల్, మంబాపూర్ గ్రామాలలో ఇంటింట సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి లక్షణాలను, నివారణ కోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జే డి డాక్టర్ జాన్ బాబు అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ రవిందర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తించి బహుళ ఔషద చికిత్స(యండిటి) (మల్టి డ్రగ్ తెరఫి)అందించినట్లయితే అంగవైకల్యం రాకుండా రోగిని కాపాడవచ్చని అన్నారు.యండిటి చికిత్స ద్వారా ఎటువంటి సమస్యలు,దుష్పరిణామాలు తలెత్తవని అన్నారు. యండిటి చికిత్స పూర్తిగా ఉచితంగా పెద్దేముల్ పిహెచ్సిలో అందుబాటులో ఉంటుందని అన్నారు. అనంతరం పిహెచ్సి సిబ్బందికి కుష్టువ్యాది లక్షణములు, చికిత్స విధానముపై నివారణ చర్యలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సర్వే శ్యాంపుల్ టీమ్ ప్రతినిధులు లోకేందర్, నర్సింహరెడ్డి, లూర్థు,అరుణ,జిల్లా ప్రతినిధులు ఈశ్వరయ్య, పిహెచ్సి ఇంచార్జ్ డాక్టర్ అజయ్, పుష్పలత, అరుణ కుమారి, ఆశావర్కర్లు,సర్పంచ్ ఆర్.శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళాశాల ప్రెషర్స్డే వేడుకలు




నృత్యం చేస్తున్న విద్యార్థులు.

**తాండూరు, నవంబరు 16, ప్రభాతవార్త:**
పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్డే వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని మంతటి పాండయ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్య అతిథిగా తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు తమ భవిష్యత్ కార్యచరణ ముందుగానే నిర్ణయించుకోవాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాక్షించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉత్తంచంద్, ప్రిన్సిపాల్ సత్య నందకుమార్, పాలకమండలి సభ్యులు ధారాసింగ్, జనార్ధన్‌రెడ్డి, నర్సింలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారంలో రమాబాయి మహిళా సంఘం నూతన కమిటీ ఎన్నిక



అన్నారంలో ఎన్నికైన రమాబాయి మహిళా సంఘం కమిటీ సభ్యులు

**కొడంగల్ రూరల్, నవంబరు 16 (ప్రభాతవార్త)**
మండల పరిధిలోని అన్నారం గ్రామంలో అంబేద్కర్ రమాబాయి మహిళా సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్‌బాబు తెలిపారు. కమిటీ అధ్యక్షురాలిగా నడిమింటి భవనమ్మ, ఉపాధ్యక్షులుగా నీటూర్ మాణిక్యమ్మ, భక్తిమల్ల శ్యామమ్మ, ప్రధాన కార్యదర్శిగా యం.కిష్టమ్మ, సహాయ కార్యదర్శురాలిగా గువ్వ అంజమ్మ, కోషాధికారిగా బసమ్మ, కావలి అంజమ్మ, సలహాదారులుగా లక్ష్మమ్మ, చిన్న నర్సమ్మ, భీమమ్మ, రాములమ్మ, సావిత్ర పకీరమ్మలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చిన్నయ్య, కొత్తూర్ బాలు, సి.రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**
విద్యార్దులు విద్యాభివృద్ధి కోసం కృషి చేయడంతో జిల్లా స్దాయిలో అవార్డు పొందిన ఉపాద్యాయులకు ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఏర్పాటు చేసిన క్లస్టర్ పాఠశాలల ఉపాద్యాయుల సమావేశంలో సన్మానించారు.ఉత్తమ బోధనతో జిల్లా స్దాయిలో అవార్డు పొందిన ఎంపీపీఎస్ పాతకొడంగల్ పాఠశాల ఉపాద్యాయురాలు ఎం.సంధ్య, ఎంపీపీఎస్ హుస్సేన్పూర్ పాఠశాల ఉపాద్యాయుడు బాకారం మల్లయ్యలను జడ్పీహెచ్ఎస్ హస్నాబాద్ క్లస్టర్ జీహెచ్ఎం మారుతి నారాయణ,జడ్పీహెచ్ఎస్ కొడంగల్ బాలికల క్లస్టర్ హెచ్ఎం ప్రసన్న, జడ్పీహెచ్ఎస్ రావులపల్లి హెచ్ఎం శామలమ్మలతో పాటు ఆర్పీలు క్రాంతి కుమార్,సిద్దు మల్లేష్‌లతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయురాలు సంధ్యను సన్మానిస్తున్న జీహెచ్ఎం మారుతి నారాయణ

# రైతుల కోసం వరి కొనుగోలు కేంద్రాలు ఏ రాష్ట్రంలో లేవు

### -ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి నవంబర్16,ప్రభాతవార్త :**
రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.బుధవారం తలకొండపల్లి మండల జడ్పీటిసి ఉప్పల వెంకటేష్,సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డితో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రారంభించారు.మండలంలోని చుక్కాపూర్,తలకొండపల్లి ,వెల్జాల్ ,రాంపూర్,గట్టుఇప్పలపల్లి,పడకల్ గ్రామాల్లో వరి ధాన్యం కేంద్రాలను వాళ్ల ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.మొదటి రకం వడ్లకు 2060 ,రెండో రకం వడ్లకు 2040 రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కేటాయించిందన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణలోనే ఉందన్నారు.

**తలకొండపల్లికి నాలుగు బస్తీ దవాఖానలు మంజూరు**

తలకొండపల్లి మండలంలోని గ్రామాలకు నూతనంగా నాలుగు బస్తీ దవాఖానలు మంజురైనట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల యాదవ్ తెలిపారు.మండలంలోని వెల్జాల్ ,చంద్రధన ,పడకల్,చుక్కాపూర్ గ్రామాలను బస్తీ దవాఖాన కింద



చుక్కాపూర్‌లో వరి ధాన్యం కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే,జడ్పీటిసి

సెలెక్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు నూతన బిల్డింగ్ కోసం 25లక్షల చొప్పున అన్ని గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి,వైస్ చైర్మన్ కూన రవి,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ సిబ్బంది శారద వెంకటేష్,సీఈవో ప్రతాప్ రెడ్డి,రైతు సమితి అధ్యక్షుడు నరసింహ,స్థానిక ఎంపిటిసి అంబాజీ,ఉప సర్పంచ్ అజీజ్,జగన్ రెడ్డి,బాల కుమార్,తదితరులు ఉన్నారు.

# దిగుబడి అంచనా కోసం పంటకోత ప్రయోగం

### -రాష్ట్రష అర్ధగణాంక శాఖ సహాయ సంచాలకురాలు సౌమ్య



పంటకోత ప్రయోగాలపై మాట్లాడుతున్న అధికారులు

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**
దిగుబడి అంచనా కోసం పంటకోత ప్రయోగాలు చేపట్టడం జరుగుతుందని, ఇందుకుగాను పంటకోత ప్రయోగాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర అర్ధగణాంక శాఖ సహయ సంచాలకురాలు సౌమ్య అన్నారు.వరి పంట దిగుబడి అంచనా వేయుటకు బుధవారం దౌల్తాబాద్ మండలంలోని కుప్పగిరి గ్రామంలోని రైతు గుండాల్ మదరప్ప సాగు చేసిన వరి పంటను క్షేత్రస్దాయిలో పంట కోత ప్రయోగాలు నిర్వహించి పంట దిగుబడి అంచనాను పరిశీలించి మాట్లాడారు.చదరపు మీటర్ల వైశాల్యంలో ప్రయోగం చేయగా 13.050కేజీ ధాన్యం ఉత్పత్తి అయినట్లు తెలిపారు.అనంతరం కొడంగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ వెదర్ స్టేషన్ పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతు సాధారణ వరిసాగు విధానం కంటే వెదజల్లే పద్ధతి ద్వారా రైతులు అదిక దిగుబడులు పొందవచ్చాన్నారు.కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నిరంజన్‌రావు,ఉపగణాంక అధికారులు రంగారావు, సరస్వతి,రాములు,రాఘవేందర్‌రావు,మండల ప్రణాళిక గణాంక అధికారులు రాజేందర్‌రెడ్డి,శ్రీనివాస్,వీఆర్ఏ ఉషప్పలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డిని కలిసిన లక్ష్మాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు

### -సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇస్తానన్న వైనం

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**
లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని కలిసి సంఘం భవననిర్మాణంకు నిధులు ఇవ్వాలని కోరినట్లు లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి మంద స్వామి తెలిపారు. బుధవారం ఉదయం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామం నుంచి ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి మల్లారెడ్డి నివాసంకు వెళ్లి కలిశారు. లక్ష్మాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం పనులు పెండింగ్‌లో ఉన్నట్లు నిధులు ఇవ్వాలని మంత్రిని కోరినట్లు దీనికి మంత్రి మల్లారెడ్డి స్పందించి ముదిరాజ్ సంఘం భవనం నిర్మాణం పూర్తి చేసే వరకు తన సహకారం ఉంటుందని, పూర్తి చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు మంద స్వామి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కటికల వెంకటస్వామి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మంద స్వామి ముదిరాజ్, ఉపాధ్యక్షులు కావలి నాగరాజు, కోశాధికారి కీసరి భాస్కర్, సెక్రటరీ కటికల గోపి, ముఖ్య సలహాదారులు భీమరి మల్లేశ్, ఎనమైన అంజనేయులు, కె.వెంకటేశ, కె.శంకర్, రాజ్‌కుమార్, ఎం.సత్యనారాయణ, దండు జగ్గయ్య, కటికల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి మల్లారెడ్డిని కలిసిన దృశ్యం

# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి



కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న నాయకులు

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు.కేంద్ర తీరుకు నిరసనగా బుధవారం స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాలతో కలిసి ఆందోళన కార్య క్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానంతో పేదలందరూ ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలందరికి అలాగే అగ్రకులాల్లో ఉండే పేదలకు కొడ్డలిపెట్టులా మారనుందని అన్నారు.ఈ నూతన విద్యా విధానం అమలైతే పేదలందరూ చదువుకు దూరమై కార్మికులుగా మారే ప్రమాద ముందన్నారు.ఈ విద్యా విధానంతో ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ ఫీజుకు రూ.50వేలు అవుతుందన్నారు.అంతేగాక ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదముందన్నారు.ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో సీఐటీయూ అద్వర్యంలో అన్ని ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూర్ చంద్రయ్య,అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అద్యక్షులు యూ.రమేష్‌బాబు,ప్రజానాట్య మండలి కళాకారులు బి. వెంకటయ్య,మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సముదాయ సమావేశం



**బషీరాబాద్,నవంబర్ 16,ప్రభాతవార్త:**
ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించే తొలిమెట్టు కార్యక్రమాన్ని బుధవారం మైల్వార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు మొదటి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల ఎఫ్.ఎల్.ఎన్ నోడల్ అధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులలో కనీస అభ్యాస సామర్థ్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తమ వంతు గట్టిగా కృషి చేయాలని సలహాలు,సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మైల్వార్ కాంప్లెక్స్ హెచ్.ఎం.విష్ణుమూర్తి, శేషగిరి, రాజశేఖర్.కాంప్లెక్స్ పరిధిలోని ఎక్మాయి, దామర్చెడ్,కంసాన్ పల్లి,కొత్లాపూర్,మంతన్ గౌడ్ తాండ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడు నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం


**వికారాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:**
బంట్వారం మండలం మాలసోమవారం గ్రామానికి చెందిన ఈడ్గి నారాయణ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు తన ఫౌండేషన్ తరపున మృతుని అంత్య క్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఇట్టి డబ్బుల ు మాలసోమారం గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి చేతుల మీదుగా మృతుడి భార్య ఈడ్గి శ్యామమ్మకు అందించారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**మర్పల్లి నవంబర్ 16 పభ్రాతవార్త :** అనుమానస్పదస్థితిలో ఉరి వేసుకుని ఓ మహిళ మృతి చెందిన సంఘటన మర్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోట మర్పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కోటమర్పల్లి గ్రామానికిచెందిన గొల్లరత్నమ్మ (35) తన ఇంట్లోని బాత్‌రూంలో ఉరివేసుకుని మృతిచెందిది కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఉన్నాయి.రావులపల్లి గ్రామానికి చెందిన పిల్లి గుండ్ల మల్లయ్యలక్ష్మమ్మల కూతురైనా రత్నమ్మను కోటమర్పల్లి గ్రామానికి చెందిన గొల్ల సుభాష్‌కు ఇచ్చి వివాహం జరిపారు.ఓ సంవత్సరం పాటు సంసారం సాఫీగా జరిగిన మరుసటి సంవత్సరం నుండి వేధించేవారనీ మృతురాలి తల్లిదండ్రులు తెలిపారు.తన కూతురి మరణంపై అనుమానం ఉందనీ వారు పేర్కొన్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మర్పల్లి యస్.ఐ అరుకుమార్ కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతుకు ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

### -శామీర్‌పేట ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి



కేశ్వాపూర్ గ్రామ రైతుకు ఇన్సురెన్స్ చెక్కును అందజేసిన శామీర్‌పేట ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**
కేశ్వాపూర్ గ్రామ రైతు బట్టంగారి వెంకట్‌రెడ్డికి ఇన్సురెన్స్ 68,500 భీమా చెక్కును శామీర్‌పేట ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి అందజేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం, శామీర్‌పేట సొసైటీ పరిధిలోని కేశ్వాపూర్ గ్రామానికి చెందిన బట్టంగారి వెంకట్‌రెడ్డికి చెందిన గేదె ప్రమాదవశాత్తు మృతిచెందినందున యునైటెడ్ ఇండియా ఇన్సురెన్స్ నుంచి బాధిత రైతుకు 68,500రూపాయల చెక్కును మంజూరు చేయటంతో ఆయనకు అందజేసినట్లు చైర్మన్ మధుకర్‌రెడ్డి వివరించారు. సొసైటీ ప్రాంగణంలో ఆ చెక్కును బాధిత రైతుకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్,డైరక్టర్ ప్రతాప్‌రెడ్డి, సొసైటీ సిఇఓ నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు దుస్తులు అందజేత

**శంకర్‌పల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త :**
మహాలింగాపురంలో గ్రామపంచాయతీ సిబ్బందికి వారి యొక్క శ్రమను గుర్తిస్తూ చిరు సత్కారంగా తనవంతు సహాయంగా బుధవారం మాచన్నగారి రాఘవేందర్‌రెడ్డి కొత్త బట్టలను (దుస్తులు) నిచ్చి వారిని సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యరెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, దయాకర్, చంద్రయ్య, మాణిక్యం, నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.



కార్మికులకు దుస్తులు అందజేస్తున్న దాత

## టిఆర్ఎస్ కార్యకర్తలకే సిఎం రిలీఫ్ ఫండా ?

### -ప్రశ్నించిన బిజెపి నాయకుడు ప్రేమ్ దాస్

**మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ప్రైవేట్ ఆస్పత్రులపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ ఆస్పత్రులపై పాలకులు శ్రద్ధ చూపడం లేదని మేడ్చల్ బిజెపి నాయకుడు జాకట ప్రేమ్ దాస్ ఆరోపించాడు. రోగాల బారిన బడిన సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వ ఆస్పత్రికి పోతే అక్కడ సిబ్బంది కొరత, సక్రమ పరికరాలు లేని కారణంగా వారిని పట్టించుకోకపోవడంతో తనువు చాలించిన సంఘటనలు చాలా చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. దిక్కులేని పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రిలో చేరి ఆస్తులు అమ్ముకుని, అప్పులు చేసి మరీ చికిత్స చేయించుకుంటున్నా కూడ డబ్బులు సరిపోతే బ్రతికి బట్టకట్టడం లేదంటే చనిపోవడం మామూలే అయ్యిందని అన్నాడు. ఆస్పత్రిలో అధిక డబ్బులు ఖర్చయ్యాయని, ప్రభుత్వం తరపున తమను ఆర్థికంగా ఆదుకునే విదంగా చూడాలని ప్రజా ప్రతినిధులను కోరుతుంటే, టీఆర్ఎస్ పార్టీ నాయకులు వారిని నువ్వు టీఆర్ఎస్ కార్యకర్తవా, తమ పార్టీ నాయకుల అనుచర వర్గం అయితే వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ వస్తుందని, లేకపోతె రాదని చెబుతున్నారని ఆయన ఆరోపించాడు. టీఆర్ఎస్ నాకుడుడు అయితేనె సీఎం రిలీఫ్ పండ్ వస్తుందా అని ఆయన ప్రశ్నించాడు. పేదల ఇబ్బందులను గుర్తించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని లేని ఎడల ప్రజలే తగిన సమయంలో తగిన విదంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించాడు.

## బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్‌గా మోహన్‌రెడ్డి



నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మోహన్‌రెడ్డిని సన్మానించిన ఆ పార్టీ నేతలు

**మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త:**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన బిజెపి నాయకుడు అమరం మోహన్‌రెడ్డి రెండో సారి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికయ్యాడు. పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ఉన్న ఆయన 2009 నుంచి 2015 వరకు రెండు సార్లు మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడుగా కొనసాగాడు. అనంతరం 2016 నుంచి నియోజకవర్గ పార్టీ కన్వీనర్‌గా కొనసాగుతున్న ఆయనను రెండో సారి కూడ అదే పదవిలో అదిష్టానం నియమించింది. కాగ తనను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బంది సంజయ్ కుమార్‌కు అదే విదంగా తనకు సహకరించిన మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డికి, నాయకుడు కొంపల్లి మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపాడు. ఈ సందర్భంగా పదవిని రెండో సారి పొందిన మోహన్‌రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నేతలు సన్మానించారు.

## రైస్‌మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాలి



డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతిప త్రం అందజేస్తున్న కాలనీవాసులు

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణ శివారులోని రైస్‌మిల్‌ల యజమానిపై చర్యలు తీసుకోవాలని పట్టణంలోని సన్‌సిటికాలనీ వాసులు డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు బుధవారం తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్ సురేష్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాలనీకి సమీపంలో గల రైస్‌మిల్ నుంచి వరిపొట్టు ప్రతి నిత్యం తమ ఇళ్ళలోకి వస్తుండడంతో ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతకొన్ని నెలలుగా సమస్యపై రైస్‌మిల్ యజమానికి తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు.రైస్‌మిల్ వాలుగోడలు ఎత్తు పెంచి మిల్లు నుంచి వెలువడే పొట్టు ఇళ్ళలోకి రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా కాలనీవాసులు బంటు గోపాల్,జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్,అంబదాస్, బుక్కశివ,ధశరత్,ఖలీద్,తిరుమలేష్ తదితరులున్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు

**కొత్తూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :**
కార్తీకమాసం సందర్భంగా 21రోజు భజన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజన మండలి భక్తాబృందం ఆధ్వర్యంలో బుధవారం శ్రీశివమారుతి ఆంజనేయస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక దేవేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ.... అత్యంత పవిత్రమైన మాసం కార్తీకమాసం ఈ మాసంలో హిందువులు నిత్యం పూజలు నిర్వ హిస్తారని తెలిపారు. ఈమాసంలో నిత్యం కోరికలు తీర్చే దైవం పరమ శివుడు ఈ కార్తీకమాసంలో శివుడికి శివారాధన చేయడం వలన పుణ్యప్రాప్తి కలుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామ కృష్ణముదిరాజ్, భజన మండలి అధ్యక్షులు మాసుల అంజయ్య, ఉపాధ్యక్షులు రమేష్, దర్శన్ చారి, సత్యనారాయణ, కృష్ణయ్యముదిరాజ్, శివ, మంగలి గోవర్దన్, చాకలి రాజు, భజన మండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

## రిత్విక్ మృతిపై మానవ హక్కులకు ఫిర్యాదు

**కొత్తూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :**
ఏఎన్ఎం మల్లమ్మ వేసిన వ్యాక్సిన్ వికటించి మూడు నెలల పసి బాలుడు రిత్విక్ మరణించిన విషయం తెలిసిందే. మరణంపై పసి బాలుడి తండ్రి చిటికెల సురేష బుధవారం మల్లమ్మపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ సబ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే తన కుమారుడు చనిపోయాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన కుమారునికి జరిగినట్టు మరెవరికి జరగకూడదంటే ఏఎన్ఎం మల్లమ్మపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా వైద్య వృత్తిలో ఉండే వారికి ఉండాల్సిన ఏ లక్షణాలు మల్లమ్మలో లేవన్నారు. అలాంటి వ్యక్తి వైద్యవృత్తికి పనికిరాదని కేవలం మల్లమ్మ నిర్లక్ష్యం వల్లే తన కుమారుడు చనిపోయాడని వాపోయారు. అందువల్ల మల్లమ్మను ఏఎన్ఎం ఉద్యోగం నుంచి తొలగించి మరెవరికి ఇలాంటి అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో శ్రీశైలంగౌడ్, ఆంజనేయులు, గ్రామస్థులు ఉన్నారు.



మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు